# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 284 శనివారం 5- 04 - 2025 పేజీలు : 08 వెల : 5

www.telanganamuchatlu.in



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209




# చర్యలకు రంగం సిద్ధం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ భూములు ఎవ్వరూ కొనొద్దంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సర్కార్ సీరియస్ అయ్యింది. బీఆర్ఎస్అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలు చేసిన భూములను తిరిగి తీసుకుంటామని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గత బీఆర్ఎస్ సర్కార్?లో అమ్మిన ప్రభుత్వ భూముల వివరాలను ఆరా తీస్తోంది. ఎన్ని ఎకరాలను అమ్మారు?, ఎంత నగదు సేకరించారనే లెక్కలు తీస్తోంది. ఆ భూముల్లో నరికిన చెట్లు, నిబంధనల ఉల్లంఘన వంటి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం వద్ద భూములు కొనుగోలు చేసిన వారికి నోటీసులు సైతం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు టైటిల్ ఇచ్చే విషయంపైనా పునరాలోచనలో పడినట్లు సమాచారం. అలాగే ఆ భూముల్లో ఎకో పార్క్, వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసే యోచనలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. వన్యప్రాణులున్న భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పర్యావరణవేత్తలు, విద్యార్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఫోర్త్ సిటీకి తరలించాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతరం ఆ ప్రదేశంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, ఎకో పార్క్ నిర్మాణం దిశగా ప్రభుత్వవర్గాలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# రేషన్ కార్డుదారులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం..

హైదరాబాద్, ఏప్రిల్ 04: రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు %వ-ఖ్జ% పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. %వ-ఖ్జ% పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. %వ-ఖ్జ% ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విధితమే.



# వక్ఫ్ బిల్లును సుప్రీంకోర్టులో సవాలు చేస్తాం: ఒవైసీ

న్యూఢిల్లీ: పార్లమెంటులో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు ను సుప్రీంకోర్టులో సవాలు చేయనున్నట్టు ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ముస్లింల మతపరమైన సంస్థలు, ఆస్తులను నియంత్రించడం అంటే ముస్లింల హక్కులను ఉల్లంఘించడమేనని ఓ ఛానల్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఆయన తెలిపారు. వక్ఫ్ బిల్లుపై కోర్టులకు వెళ్తామని, చట్టపరమైన పోరాటం సాగిస్తామని చెప్పారు. వక్ఫ్‌బోర్డులోని కీలకాంశాలను ఆయన ప్రస్తావిస్తూ, వక్ఫ్ బోర్డు అనేది ఇస్లామిక్ మత ప్రయోజనాలకు ఉద్దేశించిన ఆస్తులను నిర్వహించే మతపరమైన సంస్థ అని, ప్రభుత్వ సంస్థ కాదని అన్నారు. హిందు, సిక్కు, జైన మతాలకు చెందిన బోర్డుల్లో ఇతర మతవిశ్వాసాలు ఉన్న వారిని అనుమతించరని, అలాగే వక్ఫ్ బోర్డు ముస్లిం కమ్యూనిటీ కంట్రోల్ లోనే ఉండాలని అన్నారు. వక్ఫ్ బోర్డ్ "యూజర్ కాజ్"ను తొలగించే అవకాశాలున్నాయని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందువల్ల వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకున్న వారు వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటారని అన్నారు. ఇందులో మార్పులు చోటుచేసుకుంటే వక్ఫ్ భూములను ఆక్రమించుకున్న వారు యాజమాన్య హక్కులు పొందుతారన్నారు. ఇది రాజ్యాంగంలోని 15,21 నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని చెప్పారు. సమానత్వం,

2లో



# గ్రూప్ 1 అభ్యర్థులకు దెబ్బమీద దెబ్బ.



హైదరాబాద్, ఏప్రిల్ 4: తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులకు దెబ్బమీద దెబ్బ పడుతుంది. సర్కార్ జారీ చేసిన జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తాజాగా కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ కొందరు గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిని రద్దు చేయాలని కోరుతూ పలువురు గ్రూప్1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ కొట్టివేయంతో టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగినట్లైంది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయగా.. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల వెరిపికేషన్‌కు అభ్యర్థులను పిలవనున్నారు.నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 దరఖాస్తు సవరణకు ఛాన్స్ ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నిర్వహించే నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 (%చీజఉు%) దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించగా.. ఏప్రిల్ 3వ తేదీతో దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి గడువు ముగిసింది. 13 భాషల్లో ఆన్‌లైన్ విధానంలో 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (%×ుఋూ%)లో ఐఐటీ, ఎన్‌ఐటీ, ఆర్‌ఐఈలు, ప్రభుత్వ కళాశాలలతో సహా మొదలైన వాటిలో ప్రవేశం కోసం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా 64 జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో 6,100 సీట్లలో ఐటీఈపీ ప్రోగ్రామ్‌లో అడ్మిషన్లు కల్పిస్తారు. ఈ ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి బీఏ-బీఈడీ, బీకాం-బీఈడీ, బీఎస్సీ-బీఈడీ కోర్సు సీట్లను భర్తీ చేస్తారు. రాత పరీక్ష ఏప్రిల్ 29న నిర్వహిస్తారు.

2లో

# నేపాల్‌లో భూకంపం..ఉత్తర భారత్‌లోనూ ప్రకంపనలు

ఖాట్మండు: నేపాల్ లో శుక్రవారం సాయంత్ర స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.0 తీవ్రత నమోదైంది. 20 కిలోమీటర్ల లోతులో సాయంత్ర 7.52 గంటలకు భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకటించింది. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదని తెలిపింది. కాగా, ఉత్తర భారత్‌ను ఈ ప్రకంపనలు తాకాయని, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో పలు చోట్ల భూప్రంపకనలు చోటుచేసుకున్నాయని ప్రకటించింది. మార్చి 23న పెనుభూకంపం మయన్మార్‌ను కుదిపేసిన క్రమంలో నేపాల్‌లో తాజా భూకంపం సంభవించింది. మయన్మార్‌లో 7.7 తీవ్రతో సంభవించిన భారీ విలయంలో 3,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 4,500 మంది గాయపడ్డారు. 341 మంది జాడ గల్లంతైంది. పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవించింది.

# ఆ ప్రాంతాల వారికి బిగ్ అల్టర్

హైదరాబాద్, ఏప్రిల్ 04: తెలంగాణలో అకాల వర్షంతో పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. శుక్రవారం.. అంటే ఈ రోజు ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. రానున్న 2 గంటల్లో తూర్పు, దక్షిణ తెలంగాణల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక హైదరాబాద్ మహా నగరంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 03వ తేదీన తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో మధ్యాహ్నం నుంచి కురిసిన వర్షంతో మహానగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి.



2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# వక్ఫ్ బిల్లును సుప్రీంకోర్టులో సవాలు చేస్తాం: ఒవైసీ

హక్కుల పరిరక్షణకు ఈ నిబంధనలు గ్యారెంటీ ఇస్తున్నాయని చెప్పారు. వక్ఫ్ ఆస్తులు ఎంతమాత్రం ప్రభుత్వ ఆస్తులు కావని, అవి పూర్తిగా ముస్లిం కమ్యూనిటీకి చెందిన ఆస్తులని అన్నారు. కొత్త సవరణల వల్ల వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకుని తమ అధికారుల పరం చేస్తుందని అన్నారు. ఇది ముస్లింల హక్కులను కాలరాయడమేనని చెప్పారు. ముస్లింలకు వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయని, ఆస్తులను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారని ఒవైసీ ఆక్షేపణ తెలిపారు. ఇండియాలోని ముస్లింలు ప్రభుత్వ చర్యలతో ఇబ్బందుల పాలవుతూ, సామాజిక వివక్షకు గురవుతున్నారని ఆరోపించారు. ఇండియాలోని ఇతర మత సంస్థలు ఏవిధమైన హక్కులు కలిగి ఉన్నారో అలాంటి హక్కులే ముస్లింలకు ఉండాలని, వక్ఫ్ సవరణ బిల్లుపై చట్టపరమైన పోరాటాలు జరుపుతామని ఒవైసీ స్పష్టం చేశారు.


# ఆ ప్రాంతాల వారికి బిగ్ అల్టర్

నగరంలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. దీంతో నగర జీవులు ఆఫీస్ ముగించికొని ఇంటికి వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మరోవైపు నగరంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మరోవైపు వేసవి కాలం రావడంతో.. ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోయాయి. వాతావరణంలో తేమ శాతం కనిష్టానికి తగ్గిపోయిందని వాతావరణ శాఖ వారు వివరించారు. దీంతో ఓ వైపు ఎండలు, మరోవైపు ఉక్క పోతతో నగర జీవి ఓ విధమైన అసౌకర్యానికి గురయ్యాడు. అలాంటి వేళ.. ఒక్క సారిగా వాతావరణం మారడం.. దీనికి తోడు భారీగా వర్షం పడడంతో నగర ప్రజలు ఒకింత సాంత్వన చేకూరింది. అయితే ఈ వర్షాలు కురవడం..ఆగిన ఆనంతరం మళ్లీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడనే ఓ విధమైన ఆందోళన నగర జీవుల మదిలో మెదులుతోంది. ఇక వర్షాలు కురిస్తే.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సీఎం సూచించారు. ఆ క్రమంలో ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉండాలని వారిని ఆదేశించారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు దెబ్బమీద దెబ్బ.

ఏపీఆర్‌డీసీ దరఖాస్తు గడువు పెంపు.. ఎప్పటివరకంటే? ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీఆర్‌డీసీ సెట్-2025) దరఖాస్తు గడువును ఏపీఆర్ఈఐ పొడిగిస్తూ ప్రకటన జారీ చేసింది. 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి 2025 మార్చి 31తో ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పూర్తవగా.. ఏప్రిల్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

# నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు






**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈ కిడ్స్, ఈ ఛాంప్స్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.విద్యార్థులను అభినందించిన నారాయణ తెలంగాణ స్కూల్స్ హెచ్ఆర్ సతీష్, చిన్ననాటి నుంచే సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రదర్శనలు, విద్యపై వారి అభిరుచి విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఖమ్మం జోన్ ఏజీఎం రాంకీ, ఆర్ఐ క్రాంతి, హైస్కూల్ కోఆర్డినేటర్ ప్రవీణ్, ఛాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ, ఏవో జగదీష్, అకాడమిక్ డీన్ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## కొండపల్లి శేఖర్ రెడ్డి చింతకాని సహకార సంఘం అధ్యక్షులు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం చింతకాని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెఫెడ్ డిఎం సునీత, తహసిల్దార్ కూరపాటి అనంతరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ మొక్కజొన్న పంట మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి క్వింటాకు రూ.2225 మద్దతు ధర పొందాలన్నారు. తేమ శాతం 14 మించి ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మానస, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు తూము కోటేశ్వరరావు,సహకార సంఘం, ఉపాధ్యక్షులు మాదినేని రవి డైరెక్టర్లు కిలారు మనోహర్ బాబు నన్నక కోటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, సహకార సంఘం సీఈవో ఎం శ్రీనివాసరావు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో సంబురం గా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

## జాతీయ సైన్స్, మ్యాథ్స్, రంగోత్సవ్ విజేతలకు బహుమతుల ప్రధానం.






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబురంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. నర్సరీ తరగతి నుంచి 5వ తరగతి వరకు గత ఎనిమిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యను అభ్యసించి ఐదవ సంపూర్ణ విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవంలో సాంప్రదాయ సిద్ధంగా పట్టాలను అందించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల నిర్వహించిన దశాబ్ద కాలంలో విద్యార్థులకు బాల్య విద్యాభ్యాసాన్ని శతాబ్ది కాలం గుర్తుండేలా విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాలలో నర్సరీలో చేరి ప్రస్తుతం ఐదవ తరగతి విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం వారికి చిరస్థాయిలో గుర్తుండేలా చేస్తున్నదని పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల విద్యను, సహా పాఠ్యాంశాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక విద్యా ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడులో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. రంగోత్సవ్ సెకండ్ లెవెల్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# దివ్యాంగ చిన్నారుల భవిత కేంద్ర సేవలను వినియోగించుకోండి

## -మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**చింతకాని మండలం పరిధిలోని లచ్చగూడెం హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న దివ్యాంగ చిన్నారుల కొరకు నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో ఈ క్రింది సేవలు లభిస్తున్నాయని వాటిని మండలంలోని శారీరక మానసిక, వినికిడి లోపం, దృష్టిలోపం, అభ్యాసన సమస్యలు(చదవడం వ్రాయడం, లెక్కల చేయడంలో ఇబ్బంది పడే వారికి), మరియు బహుళ వైకల్యం ఇటువంటి సమస్యలతో బాధపడుతున్న 18 సంవత్సరముల లోపు దివ్యాంగ చిన్నారులకు వారి సమస్యను బట్టి, రెమిడియల్ టీచింగ్, స్పీచ్ తెరపి, దృష్టిలో పం ఉన్న వాళ్లకు ప్రతిరోజు ఓరియంటేషన్ అండ్ మొబైల్ టీ, బ్రెయిలీ లిపిలో శిక్షణ, మరియు శరీరక వైకల్యం గల చిన్నారులకు ప్రతి బుధవారం భవితా కేంద్రంలో, ఫిజియో థెరపీ వైద్య నిపుణులు చే ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం, ప్రతి శనివారం తీవ్ర అతి తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా వాళ్ల ఇంటికి వెళ్లి వాళ్ల పనులు వాళ్ళు చేసుకునేలా శిక్షణ ఇవ్వడం మొదలగునవి విద్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల చే ఉచితంగా ఇప్పించడం జరుగుతుంది, అదేవిధంగా అర్హత కలిగి వైకల్య ధ్రువీకరణ పత్రం సదరం సర్టిఫికెట్ పొందడంలో ఇబ్బంది పడే వారికి సర్టిఫికెట్ ఇప్పించడంలో సహాయసహకార ములు అందించడం, చిన్న చిన్న ఆపరేషన్ లు అవసరం ఉన్న వాళ్లకు వైద్య నిపుణుల సలహా మేరకు వైద్య సహాయం అందించడంలో తోడ్పడడం, సహాయ పరికరాలు అవసరమైన వారికి సమగ్ర శిక్ష, మరియు అలిమ్కో వారి సహాయంతో వారికి అవసరమగు, పరికరములు ఉచితంగా ఇప్పించడం, మరియు మానసిక , శరీరక, వినికిడి లోపం, దృష్టిలోపం మరియు ఇతర సంస్థలతో బాధపడుతున్న వారికి జాతీయ వికలాంగుల సంస్థలతో ఉచితంగా సహాయ సహకారాలు అందించడం జరుగు తుందని, తెలంగాణ సమగ్ర శిక్ష ద్వారా 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసుగల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ చిన్నారులకు, ట్రావెలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్ , బాలికలకు స్టైపెండ్, వారికున్న అర్హతను బట్టి మంజూరు చేయడానికి అవకాశం ఉందని,కావున మండలంలోని 19 సంవత్సరాల లోపు వరకు ఉన్న చిన్నారుల తల్లిదండ్రులు ఈ భ వితా కేంద్రాన్ని దీనిలో దివ్యాంగ చిన్నారుల విద్యలో శిక్షణ పొంది ఈ కేంద్రంలోపనిచేస్తున్న స్పెషల్ ఎడ్యుకేటర్స్ కే.ఎస్. కృష్ణారావు ఐ ఈ ఆర్ పి. భూక్య దస్లీ ఐ ఈ ఆర్ పి, భవిత కేంద్రం సంరక్షకురాలు, ఏ.లలిత కుమారి, వీరి సేవలను వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# వక్ఫ్ బిల్లు ను రాజ్యసభలో వ్యతిరేకించాం

## – బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** వక్ఫ్ సవరణ బిల్లును తాము రాజ్యసభలో వ్యతిరేకించామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు చెప్పారు. ముస్లింల మనోభావాలను తమ పార్టీ బీఆర్ఎస్ మొదటి నుంచి గౌరవిస్తున్నదని,ఇక ముందు,ఎప్పటికీ కూడా గౌరవిస్తుందన్నారు.

కాంగ్రెస్ అబద్దాలు చెప్పి, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని వారు విమర్శించారు.ఢిల్లీ తెలంగాణ భవన్ శుక్రవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, రవిచంద్రలు విలేకరులతో మాట్లాడారు. ముస్లింలకు వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ బిల్లును బీఆర్ఎస్ రాజ్యసభలో వ్యతిరేకించిందని తెలిపారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు సంఖ్యాబలం తక్కువ ఉన్నప్పటికీ ప్రజల పక్షాన పోరాటంలో ముందడుగులో ఉన్నామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నదని సురేష్ రెడ్డి, రవిచంద్రలు వివరించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలన్నింటిని బీఆర్ఎస్ ఎండగడుతున్నదని చెప్పారు.పార్లమెంటులో తమ పార్టీ సంఖ్యాబలం తక్కువ

ఉన్నా కూడా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మాత్రం వ్యతిరేకిస్తూనే ఉన్నామన్నారు.అబద్దాలతో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ అబద్దాల పునాదులపైనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీని తాము అడుగడుగునా అడ్డుకుంటున్నామన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు మంచిదని వారు ఆలోచన చేసుంటే రంజాన్ పండుగకు ముందే పార్లమెంటులో ప్రవేశపెట్టి రంజాన్ తోఫా అని చెప్పుకునేవారని అభిప్రాయపడ్డారు.

# బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి. పాపా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ

## 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం అభినందనీయం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బీసీ మండల పట్టణ నియోజకవర్గస్థాయి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఈ సందర్భంగా పుచ్చకాయల వీరభద్రం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతస్తుందో మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 56% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదింపజేసి పార్లమెంట్లో కూడా ఆమోదింప చేయాలని ఇక్కడ ఆమోదించిన పత్రాన్ని పార్లమెంటుకు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి, మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత ఇది మరవలేనిది ఇది చరిత్రలో నిలిచిపోయే విషయం ఈరోజు బీసీలు తలెత్తుకు తిరిగేలాగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీరు బీసీ నాయకులుగా మేము హర్షిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ జిల్లాలోని ఓ బి సి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయుటకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పట్టణ మండల బ్లాక్ ఓ బి సి కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సభ గురించి సన్నాహక సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు హాజరైనారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కొద్ది రోజులలో మన జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బీసీ ల సభను జయప్రదం చేయాలని అందుకు సమిష్టిగా భారీ జనసమీకరణ చేయాలని బ్లాక్, మండల, పట్టణ మరియు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీ లో తీర్మానించినించటం అభినంద నీయమని అన్నారు.

# తీర్థాల...మారెమ్మ తల్లి ఆలయాలకు నూతన కమిటీలు

## – ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ జరిగింది. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా భూక్యా రావోజీ, సభ్యులుగా బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోతు వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బాస్ రెడ్డి, మద్దెల ఉప్పలయ్య, భూక్యా సేవియాను నియమించారు. మారెమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా కుసుమ రాజారాములు, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాస రావు, వీర్ల వెంకటేష్, అజ్మీర వెంకన్న, కందుల అబ్బిరెడ్డి, బాణోతు భాస్కర్, బి. కమలమ్మ, కీర్తి లక్ష్మీనారాయణ, దండి రామారావును ఎంపిక చేశారు. ఏడాది పాటు వీరు పదవిలో కొనసాగుతారు. తమ పై నమ్మకంతో ఆలయ కమిటీలో చోటు కల్పించిన మంత్రి పొంగులేటికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

## 29 వ డివిజన్ లో మేయర్ తో కలిసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన శాసనన సభ్యులు

**తెలంగాణ ముచ్చట్లు :** నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి అన్నారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ రామన్న పేటలో అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పథకాని అందజేసి లాంఛనం గా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరు తినే విధంగా సన్న బియ్యం పథకాన్ని ఉగాది రోజున హుజూర్ నగర్ లో ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించారని నియోజక వర్గం లోని రామన్న పేటలో ప్రారంభించడం సంతోషం గా ఉందని దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని

తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం పేదల సంక్షేమం కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు వినూత్నం పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి పేద ప్రజల పక్షపాతి అని చరిత్రలో మొదటి సారిగా అర్హులైన పేద లకు ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందజేస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, ఎక్స్ కార్పొరేటర్ బుద్ధ జగన్, పూర్ ఖాన్, ఏం డి రఫీక్, బొమ్మ సురేష్, ఎం బి హలీం, గుర్రం మహేష్, ముప్పు సతీష్, కేశవరాజు నటేష్ కొలిపాక పద్మ, మిట్టపల్లి స్వరూప, కటకం విజయ, కోర్రె ఆశా రాణి, శ్రీనివాస్, అల్వాల స్వరూప, ఓరుగంటి శ్రీకాంత్, సౌరం బాలకృష్ణ నలగంటి వినయ్, బుర్ర శ్రవణ్ కుమార్, సందరగిరి రమేష్, మాడిశెట్టి మూర్తి పాకాల లక్ష్మణ్, జలంధర్, డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ డీలర్ సంజీవయ్య బూత్ కన్వీనర్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న, విజయ ల కుమారుడు చి : వినోద్ కుమార్, చి ల సౌ స్వాతి ల వివాహ రిసెప్షన్ లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు వరకు బీసీ ఎస్సీ ఎస్టీ యువతీ యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినరాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని, అంతేకాకుండా రెవెన్యూ వ్యవస్థను గ్రామాలలో పటిష్ట పరచడానికి, పారదర్శకమైన పాలన అందించడానికి ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను వ్రాత పరీక్షల ద్వారా శీఘ్రమే నియమించే అవకాశం ఉందని, దీనికి యువకులు సంసిద్ధత కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని, ఇంతకంటే అవకాశం మళ్ళీ రాదని, యువతకు ఉద్యోగ అవకాశాలు గాని, పేదలకు సగటు మానవునికి ఆర్థిక అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరన్న విజయ, సాయి, అద్వానీ అనిత, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య, బోడ గణేష్ బోడరాజు, ధరావత్ బీమా, శంకర్ మరియు తదితర బంధువులు యువకులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు TELTEL12273
తెలుగు దిన పత్రిక
శనివారం 5-04- 2024


## సమస్యలు పరిష్కరించాలంటూ ఖమ్మంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా

### టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ ను వెంటనే చెల్లించాలి

### 2017,2021 పే స్కేల్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

### ఈపీఎస్ కాంట్రిబ్యూషన్ చెల్లించాలి,హయ్యర్ పెన్షన్ కు అర్హత కల్పించాలి

### ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు తూము నరసింహారావు,జె.నాగేశ్వరరావు ల డిమాండ్






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం దశాబ్దాల పాటు చాలీచాలని జీతాలతో పనిచేసి వయసు పరిమితులు రీత్యా ఉద్యోగ విరమణ చేసిన తమకు జీవనం భారంగా మారిందని ఆర్టీసీ సంస్థ నుండి తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఆప్రా) ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూము నరసింహారావు,ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జె.నాగేశ్వరరావు లు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్–ఎస్ డబ్ల్యు ఎఫ్(సిఐటియు అనుబంధం) డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో తూము నరసింహారావు,జె నాగేశ్వరరావు లు మాట్లాడారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ధర్నా కార్యక్రమంలో నరసింహారావు,నాగేశ్వరరావు లు ప్రసంగిస్తూ,గత మూడు సంవత్సరాలుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంటు ను వెంటనే చెల్లించాలని,2017,2021 వేతన సవరణ బకాయిలను ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలని,అదేవిధంగా ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్(ఈపీఎస్) బకాయిలను చెల్లించి విశ్రాంత ఉద్యోగులందరూ హయ్యర్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని,రిటైర్డ్ ఉద్యోగుల భార్యా భర్తలు ఇద్దరికీ సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి అనుమతించాలని,రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ (ఆర్ఇఎంఎస్)లో ఉద్యోగి మరియు స్పౌజ్ వైద్యానికి ఉమ్మడిగా 20 లక్షల వరకూ పెంచాలని,విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ 9000 ల రూపాయలు గా నిర్ణయించాలని,ఈపీఎఫ్ చెల్లింపుకు కరువుభత్యం, వేతన ఒప్పందాలను లింకు చేయాలని,హయ్యర్ పెన్షన్ కోసం ఈపీఎస్ డబ్బులు చెల్లించినప్పటికీ హయ్యర్ పెన్షన్ పొందలేని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని,హయ్యర్ పెన్షన్ కోసం డిమాండ్ నోటీసు వచ్చి తెలియక అవకాశం కోల్పోయిన వారికి మరొక అవకాశం కల్పించాలని,ఆర్టీసీ ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత ఏ విధమైన ప్రభుత్వ పెన్షన్ లేనందున రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులందరికీ తెల్లరేషన్ కార్డులు,ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలంటూ డిపో మేనేజర్ కార్యాలయంలో వినతిపత్రం

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నిటినీ వెంటనే పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్)వీరన్న కు అందజేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ,చాలీచాలని జీతాలతో ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం అంకితభవంతో పనిచేశామని,మేము పని చేయడానికి మా కుటుంబ సభ్యులు కూడా సహకరించి వారూ త్యాగం చేశారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ చేసి వృద్ధాప్యంలో ఉన్న మాకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, యాజమాన్యం వెంటనే విశ్రాంతి ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వానికి విశ్రాంత ఉద్యోగులందరి తరపున తోకల బాబు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆందోళనల్లో పాల్గొనటానికి అందరూ సిద్ధంగా ఉండాలని విశ్రాంతి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజినల్ సహాయ కార్యదర్శి వి.రమేష్ డిపో కమిటీ అధ్యక్షులు పగళ్లపల్లి నరసింహారావు,సహాయ కార్యదర్శి గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి,ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దెల బాబు,నాయకులు ఖయ్యూం,యండి గౌస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్.వీరభద్రయ్య,కీసర వెంకటరెడ్డి,ఆకుతోట శ్రీనివాసరావు,రంగా రామారావు,కె.మధుసూధన రావు,ఉర్లుగొండ వెంకన్న,షేక్ బాషా,యండి అహ్మద్, చుట్టకుదుళ్ల రఘు,పొగాకు వెంకటకృష్ణ,బంగారు గురుబ్రహ్మాచారి,వరయ్య,జె.వెంకటేశ్వర్లు,ఎఆర్ ప్రసాద్, పి.ఆర్.వి రావు,ఎన్ ఎన్ రావు,ఏఎస్ రావు, కేవిస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం బాయ్ బాయ్...

### ఈద్ మిలాప్ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ..

### పవిత్ర మాసమైన రంజాన్ అంటే నాకు ఎంతో పరిపూర్ణమైన నమ్మకం..మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ ఐదు సార్లు నమాజ్ చేస్తూ ఏంతో పవిత్రతో పండగ జరుపుకుంటారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

శుక్రవారం ఖమ్మం షాదిఖానా నందు ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ అల్లా,వెంకటేశ్వరస్వామి,ఏసు నాకు ఒక్కటే నాకు ఏదేవుడు భరోసా ఇస్తాడనేది నామనసులో వేడుకుంటా..

గీతలో చెప్పారు పరమాత్మ దర్మం అనేది ఒక్కటే నీ మతాన్ని గౌరవించినట్లుగానే ఇతర మతాలను కూడా గౌరవించు అని ఉంది. నేను ఏ మతాలు చూడకుండా ఖమ్మం ఔన్నత్వం కోసం పనిచేసాను.నాకు ఏదైనా సంకట పరిస్థితి ఉన్నప్పుడు నాకన్నా ముందు పనిచేసిన ఎమ్మెల్యేలను గుర్తుచేసుకుంటాను.

ఈదుల్ పితర్ రోజున అందర్ని కలవలేక పోయాననే ఉద్దేశంతో ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొని అందర్ని కలిసే అవకాశం కలిగింది. మనమందరం ఐకమత్యంగా ఉండాలని అన్ని మతాలు ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో హాఫీస్ జవాద్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,ఘని,కార్పొరేటర్ మక్బుల్,జహీర్ అలీ, కొల్లి సత్యనారాయణ, నగర అధ్యక్షుడు నాగరాజు,కార్పొరేటర్ కర్నాటి కృష్ణ,కోటేశ్వరరావు, వలరాజు,జ్యోతిరెడ్డి,బుడిగం శ్రీను,మాజీ సుడ చైర్మన్ బచ్చు విజయ్,ఫిస్ సొసైటీ సుధాకర్, టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్,నాయకులు తోసిఫ్, ముజాహిద్, పిరోజ్,ఇజార్,చోటు,మున్నా,చంటి తదితరులు పాల్గొన్నారు.






## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (05.04.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 11.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్, మధ్యాహ్నం1500 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఏదులాబాద్ విలేజ్.

పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (05.04.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 10.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నా నగర్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అరుంధతి కాలనీ, హూడ కార్తికేయ, కాకతీయ నగర్, స్వర్ణగిరి కాలనీ, వైష్ణవి కాలనీ, చౌదరి కూడా విలేజ్. ఉదయం10.30 నుండి 11.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ ఏ1 టూ ఏ 23, ఏ 36 టు ఏ50 , సి4 టు సి10, పల్లవి మోడల్ స్కూల్, డి వన్ ఫేజ్ 2. మధ్యాహ్నం1500 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పోచారం అగ్రికల్చర్ ఏరియా, మధ్యాహ్నం1600 నుండి 1700 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్ జి కే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్, సూర్య నగర్, సప్తగిరి కాలనీ, రేవతి రైస్ మిల్, నారపల్లి వీకర్ సెక్షన్, ఏరియా నియర్ అంజనేయ స్కూల్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అశోక్ లేలాండ్ షోరూం నియర్ బై, రాజా ఫుడ్స్ నియర్ బై. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఇస్లావత్ అనూష కు ఘన సన్మానం

### జాతీయస్థాయి క్రీడల్లో రాణించి పెద్దమందడికి మంచి పేరు తీసుకురావాలి

### పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అనకాపల్లి తండా పరిధిలోని పిల్లిగుండ్ల తాండకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జాతీయస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా... శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ తమ సిబ్బందితో కలిసి ఇస్లావత్ అనూషను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి.. పథకాలు సాధించాలని అలాగే పెద్దమందరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మారుమూల గ్రామం నుండి వ్యవసాయ కుటుంబం లో జన్మించి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందని తాసిల్దార్ సరస్వతి, ఎంపీటీవో సద్గుణ అన్నారు. రానున్న రోజుల్లో చదువుతోపాటు, గొప్ప క్రీడాకారిణిగా ఇస్లావత్ అనూష ఎదగాలని ఆకాంక్షించారు. తొమ్మిదో తరగతి చదువుతున్న తమ కూతురు జాతీయస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, పలువురు అభినందించి వారు ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అనూష తండ్రి రెడ్యానాయక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన తండా నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం మా లంబాడ జాతికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, కార్యాలయ సిబ్బంది, పోలీస్ అధికారి బుచ్చయ్య , బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్, పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

## శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకున్న మువ్వా



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న పూజా మహోత్సవాల్లో టీజీఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా స్వామివారి ఆశీర్వచనాలను తీసుకున్న ఆయన, ఆలయ అభివృద్ధికి సహాయపడతానని భక్తులకు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పొంగులేటి యువసేన కమిటీ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ఏప్రిల్ 3 4 5 తేదీలలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం రెండో రోజు కబడ్డీ పోటీలు హెూరాహెూరీగా జరిగాయి. ఖమ్మం వర్సెస్ కృష్ణ జిల్లా, బోడియా తండా వర్సెస్ చంద్రు తండా ఈ పోటీని ఎస్సైలు దివ్యశ్రీ , శ్రీధర చారి టాసు వేచి ప్రారంభించారు. 2 వ రోజు ప్రారంభమైన కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. సాగుతున్న పోటీల్లో నువ్వా నేనా అన్నట్టు రసవత్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి (భర్త) ముద్ర బోయిన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు దంతాల శ్రీనివాసరావు, అంబాల నాగేశ్వరరావు, అయిత గాని నాగరాజు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మద్దెల విజయలక్ష్మి, కొండ విజయ , శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మీనారాయణ, అయితే గాని నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతగాని ప్రభాకర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లింగయ్య ఐతగాని రాంగోపాల్ మద్దెల ఉపేందర్ గోపి లక్ష్మయ్య అని రంగయ్య మొక్క రమణ, గోపి లక్ష్మయ్య అంబాల శరత్ సింహాద్రి రంగయ్య గోపే రాంబాబు కత్తి వెంకన్న కొండ వెంకన్న (టీచర్) గోపి రవి, బాలబోయిన గోపీ కాసాని వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా గొర్రెగుట్ట శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గొర్రెగుట్ట గ్రామంలోని కోదండరామాలయంలో శుక్రవారం శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సోయం వీరభద్రం, ఎల్ఎస్సిఎస్ మాజీ అధ్యక్షుడు రావు జోగేశ్వరరావుకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.సోయం వీరభద్రం మాట్లాడుతూ, శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆశీస్సులతో పంటలు సస్యశ్యామలంగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కోదండరామాలయ అభివృద్ధికి రూ. 10,116 విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో బాబూరావు, భానుచంద్రమూర్తి, రాంబాబు, భరత్, గణేష్, లాలూ, బాలకృష్ణ, లక్ష్మయ్య, పవన్, లక్ష్మణ్, వాడే నాగుబాబు, వాడే వీరస్వామి తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు.....



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
### నాణ్యమైన ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధనకు అవకాశం...

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు, విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్యహెూఅందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కే.వి.సి.ఎం కళాశాల, తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు, ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్రేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారాహెూవేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని, ఇందులో భాగంగా మౌళిక వసతులు, ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని, క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంటహెూఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ముజబుల్ ఖాన్



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ముజబుల్ ఖాన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎండాకాలం నేపథ్యంలో నియోజకవర్గంలోని నీటి సమస్యల్ని గుర్తించి, ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే కొత్త బోర్లు ఏర్పాటుచేయాలని, రిపేర్ అవసరమైన మోటర్లను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో షాదీఖానా నిర్మాణ పనులు, ఖబరిస్తాన్ చుట్టూ గోడల నిర్మాణం, పలు మసీదుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు.

## ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తున్న ప్రభుత్వం

### కండ్లకు గంతలు కట్టుకొని ఎండిన పంట పొలాల్లో బిఆర్ఎస్ నాయకుల నిరసన
### తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



**తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు తో పొలాలన్ని ఎండి పోయి రైతులు అప్పుల పాలయ్యారని గుడితండా గ్రామ పంచాయతీ పరిధిలో ని ఎండిన పొలాల్లో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం కోసం రైతులకు. మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ఈ 16నెలల పాలనలో నెర వేర్చ లేదని అన్నారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దగాపాలన చేస్తుందని ఇందిరమ్మ పాలన అంటే రైతుల పంట పొలాలు ఎండబెట్టాడమ అని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. మండల నాయకులు దొంగరి శ్రీనివాస్. మట్టిపల్లి వెంకట్ స్థానిక సర్పంచ్ భారతి పుణ్యానాయక్ గ్రామాశాఖ అధ్యక్షులు గుగులోతు రవి నాయక్ మరియు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
శనివారం 5-04- 2024


# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి

## పెట్టుబడులు, పరిశ్రమల రాకతో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు

## వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి అభినందనలు

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన





**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు.

ఈ మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు.

ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.

పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మెగా జాబ్ మేళా కు పెద్ద ఎత్తున హాజరైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పించాలనే సంకల్పంతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు లోను ఉద్యోగ, ఉపాధి అవకాశాల ను కల్పిస్తామన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. రాబోయే నాలుగేళ్ల లోనూ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలు ఐదు వేలకు పైగా ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ భూపాలపల్లి లోను ఈ నెల 26వ తేదీన మెగా జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్స్ పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా మెగా జాబ్ మేళా లో పాల్గొన్న వివిధ కంపెనీలు అర్హతలను బట్టి ఇంటర్వ్యూలలో ఆఫర్ లెటర్లను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద తదితరుల చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి.....

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

## 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా

## నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలి

## సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.







**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు.

మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు.

రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇమ్మానుయేల్ రాజ్ జన్మదిన వేడుకలు

## -ఇమ్మానుయేల్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు

## అన్నదానంతో హృదయాలను గెలుచుకున్న యువ నాయకుడు

## -పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆయన అభిమానులు



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**
టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర కుమారుడు,యువ కాంగ్రెస్ నాయకుడు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్ పుట్టినరోజును ప్రత్యేకంగా,సేవా కార్యక్రమాలతో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.

జాఫర్ ఘడ్ మండల కేంద్రంలోని మా ఇల్లు ప్రజాధరణ అనాధాశ్రమంలో ఇమ్మానుయేల్ రాజ్ పుట్టిన రోజు వేడుకలు చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి చిన్నారుల ముఖాలలో చిరునవ్వులు తెచ్చారు. ఆ చిన్నారులకు అవసరమైన వనరులను అందించాలన్న సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్లూరి మౌనిక, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజకుమార్, స్టేషన్గన్పూర్ మండల మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మండల ప్రధాన కార్యదర్శి పద్మ, యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో...

ఇమ్మానుయేల్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మరో సేవా కార్యక్రమం





నిర్వహించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర వ్యక్తిగత కార్యదర్శి అభిలాష్ కేంద్రానికి వెళ్లి చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా చిన్నారులతో మమేకమై వారిని సంతోషపరిచిన అభిలాష్, ఇమ్మానుయేల్ రాజ్ భవిష్యత్తులో ప్రజల హృదయాలలో స్థానం పొందే



నేతగా ఎదగాలని, ప్రజాసేవే ఆయన లక్ష్యంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ రెండు సేవా కార్యక్రమాల ద్వారా ఇమ్మానుయేల్ రాజ్ పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామస్థులు ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

అంతకు ముందు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని సింగపురం ఇందిరా నివాసంలో వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యువనాయకుడు ఇమ్మానుయేల్ రాజ్ జన్మదినాన్ని పురష్కరించుకుని కేకు కట్ చేసి,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణి చేశారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి.

## పార్క్ లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వండి

## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మంజూరు చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పనుల పురోగతిపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు,సిపి సన్ ప్రీత్ సింగ్, వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద పి ప్రావీణ్య, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి లతో కలిసి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్లోని ఇండస్ట్రీల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు గాను స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా




స్థానికులకు నైపుణ్యం కల్పించి నియమించు కోవాలని అన్నారు.

యంగ్ వన్, గణేష ఈకో టెక్స్టైల్స్ కంపెనీల ద్వారా నిర్వహణ గురించి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టిజిఐఐసి) డైరెక్టర్ ధరణికాంత్ మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఆర్ అండ్ ఆర్ లేఔట్ లో పట్టాలిచ్చిన 863 రైతులకు వారి అభ్యర్థన మేరకు 50 గజాల నుండి 75 గజాలకు అందించుటకు టిజిఐఐసి ద్వారా అదనంగా రెండు ఎకరాల భూమి కేటాయించినందున వెంటనే తిరిగి లే అవుట్ ప్లాట్లు చేసి రాజీవ్ గాంధీ టౌన్ షిప్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో చేపడుతున్న అభివృద్ధి గురించి అంతర్గతంగా బీటీ రోడ్లు పూర్తయ్యాయని, స్ట్రామ్ వాటర్ డ్రైన్, విద్యుత్ సప్లై పనుల టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశుసంవర్ధక శాఖ ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపగా. దీనికి అదనంగా కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

మైక్రో మినీ స్మాల్ ఇండస్ట్రీస్
(ఎంఎస్ ఎంఈ) జిడిపి పథకం క్రింద 10.10 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కనీస మౌళిక వసతులైన రోడ్లు, డ్రైన్స్, మంచినీటి సరఫరా, సంప్, పరిపాలన భవనం నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని జులై 2025 నాటికి పూర్తవుతాయని తెలిపారు.

వర్షాకాలంలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నివారణ నిమిత్తం నాలా అభివృద్ధి పనుల పై సమీక్షిస్తూ లుజ్ సైల్ ఉన్నందున సాంకేతికపరంగా రీ డిజైన్ చేసి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

గ్రీనరీపై సమీక్షిస్తూ రోడ్లకు ఇరువైపులా సెంట్రల్ మీడియంలో గుర్తించిన కొన్ని ప్రధాన ప్రాంతాల్లో అటవీ ఉద్యానవగల శాఖల సంయుక్త సంయుక్తంగా మొక్కలు నాటి పచ్చదనం పెంచనున్నట్లు కలెక్టర్ తెలుపగా దీనికి ఆయా పనులు వర్షాకాలం ప్రారంభం వరకు పూర్తి అవ్వాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

సంగేమ్, గీసుకొండ మండలాల్లో గుడుంబాకు బానిసైన వారిని చైతన్యం కల్పించాలని శాసనసభ్యులు రేవుల ప్రకాశ్ రెడ్డి కోరగా, గుడుంబా పై ఉక్కు పాదం మోపాలని అందుకుగాను ఎక్సైజ్ పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనికి తోడుగా రిహాబిలిటేషన్ కేంద్రాల ద్వారా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా జిల్ల కలెక్టర్లు ప్రత్యేక చొర తీసుకోవాలని మంత్రి సూచించారు.

పరకాల నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోనీ మహిళకు గీసుగొండ సంగేమ్ మండలాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 51 బ్యాచెస్ లను ఏర్పాటు చేసి 17 17 మహిళలకు శిక్షణ కల్పించి శిక్షణ పూర్తి చేసుకున్న 82 మంది మహిళలకు మంత్రించేతుల మీదుగా ఈరోజు దృవపత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు కైటెక్స్ యంగ్ వన్ గణేశా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

## -మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది
## -రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులి

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరకాల నియోజకవర్గ పరిధిలోని గీసుకొండ, సంగెం, ఆత్మకూర్, దామెర మండలాలకు సంబంధించి కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు.





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించి మాటల వరకే పరిమిత కాకుండా మహిళా సాధికారత విషయంలో నేనున్నా అంటూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అండగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు అందరూ కూడా ఓరుగల్లు పట్టణానికి సంబంధించి అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి పాలసీ విధానాలతో ప్రజలకు ఉపయోగపడే ప్రగతిశీల కార్యక్రమాలను ఖచ్చితంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వము వచ్చిన తర్వాత 57వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయం మీ అందరికీ తెలుసేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను లక్షాధికారిని చేస్తామన్నప్పుడు కొందరు అవహేళన చేసి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ మహిళా వడ్డీ లేని రుణాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలి ఆ ప్రయత్నంలోనే మరొక సంకల్పం చేపట్టిందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళుతుందన్నారు. మహిళలకు ఏదైనా పనిని అప్పగిస్తే విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారు అనే గట్టి నమ్మకంతో ముందుకువెళ్తున్నట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు స్వయం ఉపాధి పథకాలను పెద్ద ఎత్తున తీసుకెళ్దామన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిద్దామన్నారు. పదిమంది కలిసి మధ్యస్థాయి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలో సంబంధించిన పారిశ్రామికవేత్తలతో మాట్లాడి శిక్షణ పొందిన వాళ్లు ఉపాధి అవకాశాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కుట్టు శిక్షణ కేంద్రాలను నడుపుతున్న దాంట్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఇక్కడే ఉపాధి పొందే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో మీకు కూడా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి కూడా పెద్ద ఎత్తున మహిళలను ఆర్థికాభివృద్ధిలో నడిపించే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, డె యిరీ పరిశ్రమ ఏర్పాటుచేసి పాల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలనే ఒక సంకల్పంతో ముందుకు వెళ్తామ న్నారు. వీటి ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధితో పాటు ఆర్ధిక పురోగతి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా ఇక్కడ ఒక వాణిజ్య కేంద్రాన్ని ఏర్పాటుకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే యోచిస్తున్నారని అన్నారు. పరకాల ఒక ప్రధానమైన కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వాణిజ్య కేంద్రంగా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముందుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ మీ వైపు చూస్తున్నరని, మీరు క్రియాశీలకంగా పని చేస్తారని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనము ఉత్పత్తి చేసే ప్రతి ఒక్క ఉత్పత్తి దేశ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు సంబంధించి వారి ఉద్యోగాలు మాకు కావాలి అన్నప్పుడు వారే మీ దగ్గరికి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి గ్రామీణ ప్రాంతంలో మీ ఇంటి దగ్గరే ఉద్యోగ అవకాశాలు ద్వారా పదిమందికి మేలు చేయాలన్నారు. కొత్తతరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముందుకు వెళు తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మరొక పథకం రాజీవ్ యువ వికాసం తీసుకువచ్చిందన్నారు. రాజీవ్ వికాసం పథకానికి సంబంధించి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రావడం సంతోషకరంగా ఉందన్నారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి శ్రీధర్ బాబు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ఇద్దరూ కూడా పరకాల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో సహకరిస్తున్నారని, ఈ సందర్భంగా ఇరు జిల్లాల కలెక్టర్లకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. మహిళలు అంటే తనకి ఎంతో ఎక్కువ గౌరవమని అన్నారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి మండలంలో మండల బిల్డింగ్ ఏర్పాటు చేయడమే కాకుండా పాకాల మహిళా బ్యాంక్ అని దేశంలోనే ఫస్ట్ టైం డ్వాక్రా గ్రూపులతోటి మహిళా బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గ పరిధిలో మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం రెండు సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నామని, ఇంకొకటి పరకాలలో ఏర్పాటు చేసుకునేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. వివిధ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడంలో అన్ని శాఖల అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. పాల ఉత్పత్తి రంగంలో రైతులను ప్రోత్సహించేందుకు రైతులను శిక్షణ కోసం ముల్కనూరు డెయిరీ లో బ్యాచుల వారీగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 54 గ్రూపులు రిజిస్ట్రేషన్ కూడా అయిపోయిందన్నారు. ఇంట్లో ఆడబిడ్డ సంపాదించడం నేర్చుకుంటే కుటుంబం మొత్తం బాగుపడుతుందని, మీరు పునాది ఎంత బలంగా చేసుకుంటే మీ పిల్లలు భవిష్యత్తు అంత బలంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50వేల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు వివిధ యూనిట్ల నెలకొల్పి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు సబ్సిడీని అందజేస్తుందని, రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నారు కనుక ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ కంపెనీల వారితో సమావేశమై మహిళలకు ఉపాధి విషయమై మాట్లాడారని పేర్కొన్నారు. కుట్టు శిక్షణలో నైపుణ్యం కలిగిన మహిళలకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. దాదాపు పదివేలు కంటే ఎక్కువ మందికి ఉద్యోగం కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం నాలుగు సెంటర్స్ ఏర్పాటు చేసి అక్కడ కావాల్సిన సదుపాయాలు అన్ని కూడా కల్పించినట్లు తెలిపారు. ఇతర మండలాల్లో కూడా ఇలాంటి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎవరైతే శిక్షణ పొందుతున్నారో కంప్లీట్ 30 రోజులు వాళ్ళు వదలకుండా ట్రైనింగ్ తీసుకోవాలన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో కుట్టు శిక్షణ కేంద్రాలను మార్చి 8 నాడు సంగెం, గీసుకొండ మండలాల్లో రెండు శిక్షణా కేంద్రాలని ప్రారంభించుకున్నామని అన్నారు. కుట్టులో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీంట్లో ఫోర్ వీక్స్ లో ఫస్ట్ వీక్ బేసిక్ ట్రైనింగ్ అనేది ఇచ్చారని, ఇందులో నార్మల్ స్టిచ్చింగ్ మిషన్స్ మీద ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత రిమైనింగ్ త్రీ వీక్స్ అడ్వాన్స్ ట్రైనింగ్ అండ్ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ స్టిచింగ్ నుంచి మహిళలకు మాస్టర్ ఫైనర్ల ద్వారా శిక్షణనిచ్చినట్లు తెలిపారు. అడ్వాన్స్ ట్రైనింగ్ ఏదైతే అవసరమో ఆ కంపెనీలో ఉద్యోగం పొందడానికి దానిమీద బేసిక్ ట్రైనింగ్ అండ్ అక్కడ ఉద్యోగం పొందితే ఎలాంటి ఫెసిలిటీస్ ఉంటాయి ఇలాంటి బేసిక్ నాలెడ్జ్ వాళ్లకి ఇచ్చారని పేర్కొన్నారు. సార్ అండ్ ఇది అయిన తర్వాత లాస్ట్ వన్ టు డేస్ వాళ్ళకి అసెస్మెంట్ అనేది తీసుకున్న తర్వాత షార్ట్ లిస్ట్ అయిన పీపుల్ నుంచి ఒక 20 మందిని సెలెక్ట్ చేశారని అన్నారు.

ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ వరంగల్ డిఆర్డిఓ లు మేన శ్రీను, కౌసల్యా దేవి, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పేద వర్గాలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ

## కన్న తల్లిలా కడుపు నింపే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
## ప్రజా పంపిణీ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
## అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**తెలంగాణ ముచ్చట్లు :** :రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే పథకం సన్న బియ్యం పంపిణీ పథకమని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్,చాగల్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రం, చెల్పూర్ మండలం శ్రీపతిపల్లి,మల్కాపూర్,చిన్న పెండ్యాల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్దవాళ్ళు,పేదవాళ్ళు అనే తేడా లేకుండా దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, అదనపు భారం పడుతున్న పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.ఇక పై రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకూడదు,దళారుల మాటలు నమ్మి సన్న బియ్యం అమ్ముకోకూడదని సూచించారు.ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు,కలెక్టర్లు తినే బియ్యమే



రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది ఈ బియ్యాన్ని వండుకోవాలి,వాడుకోలని కోరారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకునే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.గత 15ఏళ్లుగా నియోజకవర్గాన్ని పట్టించుకోని వారుప్రెస్ మీట్లు పెట్టి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల నిధులు తీసుకువచ్చి స్వయంగా ముఖ్యమంత్రిని తీసుకువచ్చి శంకుస్థాపన చేయించానని తెలిపారు.రెండు సంవత్సరాలు తిరిగే లోగ స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు.నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు,కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in